నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 21, మార్చి 2024 పేజీలు: 04



# తానూ నాయక్ స్ఫూర్తితో గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడుదాం..

## 74వ వర్ధంతి సందర్భంగా గిరిజన హక్కుల గర్జన సభలో గిరిజన సంఘాల నేతల పిలుపు

**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ మార్చి 20:**

రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కామ్రేడ్ తానూ నాయక్ 74వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన హక్కుల గర్జన పేరుతో రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ అధ్యక్షతన బుధవారం రాష్ట్ర సదస్సును సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్‌లో నిర్వహించారు. ఇందులో గిరిజన సంఘాలు, మేధావులతో పాటు రాష్ట్ర నలుమూలల మిగతా 2లో..



# తెలంగాణలో ఏ గ్రామానికెళ్లినా..
# ఎండిన పంటలే దర్శనం

**మిర్యాలగూడ (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:**

మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి ఎండిన పంట పొలాలను గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరిశీలించారు. అన్నదాతలతో ముచ్చటించి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. నీరు అందించే అవకాశం ఉన్న ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు నీళ్ళు రైతులకి అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో ఏ గ్రామానికి వెళ్ళిన ఎండిన పంట పొలాలే దర్శనమిస్తున్నాయని, పెట్టుబడులన్నీ మట్టిలో కలిసిపోయి రైతులు విలపిస్తున్నారన్నారు. ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే ,అధికారులు కూడా రైతుల వంక కన్నెత్తి చూడట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మంత్రులకు రాజకీయాలు, అక్రమ వసూళ్లు, దందాలు తప్ప, రైతుల గోడు పట్టట్లేదని అన్నారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ లు ఉత్తరకుమారులని, ప్రగల్భాలు పలకడం తప్ప దేనికి పనికిరారని అన్నారు. వారుకి ఎంతసేపు రాజకీయాలు చేయడం తప్ప రైతుల సంక్షేమం పట్టలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య పూరిత వైఖరితో మిగతా 2లో..



# దళిత జర్నలిస్ట్ ఫోరం డైరీ ఆవిష్కరణ



2లో..



2లో..

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..

## - ఎమ్మెల్యే మేఘారెడ్డి, మంత్రి జూపల్లి ఆధ్వర్యంలో చేరికలకు తలుపులు తెరిచిన కాంగ్రెస్ పార్టీ..

నేటి ఫోకస్ న్యూస్

గురువారం 21, మార్చి 2024

# రానూ నాయక్ స్ఫూర్తితో

## గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడుదాం










(మొదటిపేజీ తరువాయి..)

నుండి గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ భంగ్యా భూక్యా, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్ రాంనాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, ప్రొఫెసర్ శంకర్, కాంగ్రెస్ యస్టీ సెల్ నాయకులు విజయబాయి, ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, టోరి గోరి బంజారా ఛానల్ జర్నలిస్ట్ అశోక్ రాథోడ్,కళ్యాణ్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం, ఎం.రవి నాయక్, కె.శంకర్,భూక్యా హరి,వి.రామ్ కుమార్,బాల్యా నాయక్, వెంకట్రామ్ నాయక్,రఘు నాయక్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ భంగ్యా భూక్యా మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశానికే ఆదర్శమని అన్నారు. జనగామ ప్రాంతంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో కమ్యూనిస్టులు రాకముందే ఆ ప్రాంతంలో దొరలు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా లంబాడి గిరిజనులు పోరాడారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల అండతో విసునూరు రామచంద్రారెడ్డి దొరల ఆగడాలపై విరోచితంగా పోరాడటంలో రానూ నాయక్ ఆరుగురు అన్నదమ్ములు కీలక పాత్ర పోషించారన్నారు. పటేల్ సైన్యాలు పారిపోయిన దొరలను వెంటబెట్టుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వేలాదిమంది పోరాట వీరులను చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ద్రోహులు ఇచ్చిన సమాచారంతో పటేల్ సైన్యం రానూ నాయక్ ను బంధించి దళాల నాయకులు ఆచూకీ చెప్పాలని ఎంత హింసించినా చెప్పకపోవడంతో అతని ధైర్య సాహసాలను చూసి సైన్యం చంపకుండా వదిలివేశారన్నారు.అక్కడే కాచు కుని కూర్చున్న కటారి నర్సింగ్ రావు దొర,అతని గుండాలు రానూ నాయక్ ను బండి చక్రానికి కట్టి శరీరం ముక్కలయ్యేదాకా ఈడిపించి చంపి వేయడం బాధాకరమన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్లు వక్రీకరించి ఓట్ల రాజకీయానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఆదివాసీ గిరిజన తెగల మనుగడ ప్రమాదకరములో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ శ్రీరాం నాయక్ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ రాజ్యాంగంలోని గిరిజన హక్కులు, చట్టాలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడిని తీవ్రతరం చేసిందన్నారు. ఆదిమ కాలం నుండి గిరిజన తెగలు కొనసాగిస్తూ వస్తున్న ఆహారాలవాట్లు, సంస్కృతి, ఆచారాలపై ఆధిపత్య మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది హైందవీకరించే ప్రయత్నం చేసిందన్నారు. గో గుండాల పేరుతో మూక దాడులు చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో గిరిజనులపై దాడులు, హత్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసినా వారిని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనులకు ఉన్న హక్కులను కాలరాస్తూ గిరిజనేతరులకు భూమిపై హక్కులు కల్పించేందుకు గిరిజన చట్టాలను రద్దుచేసిందుకు సిద్ధపడిందన్నారు. 1/70, పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టం2006 ను సైతం కాలరాస్తూ అడవులు, అటవీ సంపాదను అంబానీ ఆదానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెడుతూ అటవీ సంరక్షణ నియమాలు 2023 పేరుతో నూతన చట్టాన్ని చేయడం గిరిజనుల్లో తీవ్ర ఆందోళన, అభద్రతాభావానికి గురవుతున్నారన్నారు. ఒక దేశం ఒకే చట్టం ఉండాలనే పేరుతో స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో గిరిజనులు పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాసేందుకు పూనుకున్నది. బీజేపీ మూడోసారి అధికారంలో వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు ఎటువంటి హక్కులు లేని మనువాద రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. రిజర్వేషన్లు క్రమంగా నిర్వీర్యం చేస్తూ రద్దు చేయాలనే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగం సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతుందన్నారు. ఈ తరుణంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దానికి మద్దతునిస్తున్న పార్టీలను ఓడించాల్సిన బాధ్యత గిరిజన తెగలపై ఉన్నదని విజ్ఞప్తి చేశారు. కొన్ని ముఖ్యమైన గిరిజన డిమాండ్లపై డిక్లరేషన్ను ప్రవేశపెట్టారు.

### గిరిజన డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు

1)ఒక దేశం ఒకే చట్టం అనే పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం గిరిజనులకు కల్పించిన రాజ్యాంగ హక్కులు, చట్టాలను కాలం రాయడాన్ని విరమించుకోవాలి.

2)గిరిజన హక్కులను కాలరాస్తూ అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023ను ఉపసంహరించుకోవాలి.

3)రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూల్ ప్రాంతాల్లో బీజేపీ పాలిత రాష్ట్రాలు గిరిజనేతరులకు భూమిపై హక్కులు కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.

4)తెలంగాణలో గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టిన బిజెపి పార్లమెంట్ సభ్యుడు సోయం బాబురావును కేంద్ర ప్రభుత్వం కట్టడి చేయకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని తీసుకోవడం గిరిజన తెగల మధ్య మరింత ఆజ్యం పోసింది. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.

5)అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 లోని కటాఫ్ తేదీని 2020 వరకు పొడిగించాలి. అప్పటివరకు పోడు భూములను సాగు చేస్తున్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి. పోడుభూములపై యాజమాన్య హక్కుకల్పించి బ్యాంకురుణాలు ఇవ్వాలి.

6)వేలాదిమంది గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బయ్యారం ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేయాలి.

7)నల్లమల్లలో యురేనియం తవ్వకాలను నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలి.

8)దేశవ్యాప్తంగా పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ ను పెంచాలి.

9)ములుగు లో ఏర్పాటు చేస్తున్న గిరిజన విశ్వవిద్యాలయంలో గిరిజన విద్యార్థులకు 80 శాతం రిజర్వేషన్ కల్పించాలి.

10)జాతీయ ఎస్.టి.కమిషన్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలి.

11)తెలంగాణలో గిరిజనులకు పెంచిన 10 శాతం రిజర్వేషన్ జీవో 33ను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి.

12)షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. జీవో నెంబర్ 3 స్థానంలో అవే హక్కులతో మరో జీవోను జారీ చేసి రాజ్యాంగబద్ధత కల్పించాలి.

13)ప్రవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలి.

మరో 15 రకాల సమస్యలను డిక్లరేషన్ లో పొందుపరిచారు.

# దళిత జర్నలిస్టు ఫోరం డైరీ ఆవిష్కరణ

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

నూతన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన, నగరిగారి ప్రీతమ్ చేతుల మీదుగా దళిత జర్నలిస్టు ఫోరం డైరీ ఆవిష్కరణ చేయడం జరిగిందని, దళితు జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ తెలిపారు. అనంతరం డైరీని బహుకరించడం జరిగిందాని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రీతమ్ మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టు ఫోరం డైరీని రూపొందించిన రాష్ట్ర కమిటీకి అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంబవ న్యూస్ సీఈవో, మహా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ముత్యాపాగా నర్సింగ్ రావు, అశోక్, శ్రీనివాసులు, సుగుణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి:

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం తరఫున పట్టు సాధించేందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లతో మమేకమవుతూ ఒక్క ఓటును కూడా జారవిడుచుకోకుండా పట్టు బిగిస్తున్నారు. మెగా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో తమ ప్రాబల్యం అధిష్టాన పెద్దల దగ్గర చూయించుకునేలా దూకుడు పెంచారు. ఇందులో భాగంగా నియోజకవర్గంతో సంబంధం లేకుండా మక్తల్, దేవరకద్ర, కొల్లాపూర్ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటు బ్యాంకును కాంగ్రెస్ ఖాతాలో వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు జరిపి ఓటు వేసేలా వ్యవహారాన్ని చక్కబెడుతున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువాలు కప్పుకునేందుకు ఎమ్మెల్యేతో సంప్రదింపులు జరిపినట్లు ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో వనపర్తి నుంచి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని మేఘా రెడ్డి భావిస్తున్న ట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో మొత్తం 117 ఓట్లకు గాను ఇప్పటికే సుమారు 90 మంది ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గుప్పిట్లో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. పార్టీ మారాలనుకునే ప్రజా ప్రతినిధులకు ఇదే అవకాశంగా భావించి కొందరు వారంతటికి వారే ఎమ్మెల్యేను సంప్రదించి తాము స్థానిక సంస్థల ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేస్తాం కానీ తమను పార్టీలోకి తీసుకోవాలని వేడుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందు లో భాగంగానే ఎమ్మెల్యే మెగా రెడ్డి ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలతో మంత్రి జూపల్లి కృష్ణారావు మార్గ నిర్దేశతత్వంలో ముందుకు పయనిస్తున్నారు. ఇంకొందరు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వ్యవహార శైలి నచ్చక ఆయనకు ఎదురు చెప్పలేక మూకుమ్మడిగా బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా ముందుకు కదిలేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్‌ను వీడే ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే మేఘారెడ్డి క్షేత్రస్థాయిలో చర్చలు జరుపుతూ పావులు కదుపుతుండడంతో రానున్న రోజుల్లో బిఆర్ఎస్ కోటకు బీటలు వారడం ఖాయంగా కనిపిస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో మేఘారెడ్డి నియోజకవర్గంలో పట్టును పదిలపరుచుకునే పనిలో నిమగ్నమయ్యారు.

తెలంగాణలో ఏ గ్రామానికెళ్లినా..

# ఎండిన పంటలే దర్శనం

(మొదటిపేజీ తరువాయి..)

రైతులు మరింత అగాధంలోకి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి కరువుపై సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యం.యల్.సి మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, జడ్పీ కొ ఆప్షన్ మెంబర్ మోషీన్ అలీ, బి.అర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కంచర్ల కృష్ణా రెడ్డి, మాజీ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, బి.అర్.యస్ నాయకులు, చోవగాని బిక్షం గౌడ్, కట్టా మల్లేష్ గౌడ్, హాతీరాం నాయక్, వీరకోటి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాములు గౌడ్,సాయన్న, కుర్ర శ్రీను, రవి, వెంకటేశ్వర్లు, షోయబ్, రమణ, శివ, బచ్చలకురి శ్రీను, యాదగిరి, బిక్షా నాయక్, లింగయ్య, ఛీన్యా నాయ క్, దుండిగాల శ్రీని వాస్, వీర య్యా, జానపాటి శ్రీను, కోటి రెడ్డి, శ్రీనివాస్, యర్రయ్య పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజయం ఖాయం!

**బిఆర్ఎస్ యువనేత గోరేటి సూరి!**

( నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చ్ 20) : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజయం ఖాయమని బిఆర్ఎస్ యువనేత గోరేటి సూరి అన్నారు తాడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలు దోపిడి పార్టీలని ఆరోపించారు బిజెపి పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలోని సంపద అంత కార్పొరేట్ శక్తులకే దారా దత్తం చేస్తున్నారని అన్నారు కేంద్రంలో బడే భాయ్ మోడీ అయితే రాష్ట్రంలో చోటాభై రేవంత్ రెడ్డి అని విమర్శించారు పేద వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాచరణ ఉంటుందన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాల పేదలు అభివృద్ధి చెందాలంటే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్లమెంటుకు పోవాలని అన్నారు నాగర్ కర్నూల్ పార్లమెంట్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు



# వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం అందజేసిన బోయ ఐక్య కార్యాచరణ కమిటీ**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇతర కులాలకు ప్రకటించిన విధంగానే వాల్మీకి బోయలకు కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వాల్మీకి ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ఆధ్వర్యంలో బుధవారం వాల్మీకి ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మెగా రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వాల్మీకిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా నిరుపేదలైన బోయలకు మేలు జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు తమ విజ్ఞప్తిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వాల్మీకిలకు ఎస్టీ హెూదా కల్పిస్తామని నమ్మించి నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సింగోటం నాయుడు బుడ్డన్న అంజి రఘుపతి నాయుడు రవి నాయుడు బాలస్వామి నాయుడు ఎద్దుల రవి బాలస్వామి ఎద్దుల రమేష్ గోపాల్ సురేష్ సంజన్న నాయుడు వెంకటేష్ వినయ్ శివశంకర్ రాములు చందు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్ల పేరుతో బెదిరించిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు!

**న్యూ లైఫ్ హాస్పిటల్ యాజమాన్యంపై కొందరి వ్యక్తుల దౌర్జన్యం!**



(నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ మార్చ్ 20) : స్థానిక న్యూ లైఫ్ హాస్పిటల్ యాజమాన్యంపై కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగి డబ్బులు ఇవ్వాలంటూ బెదిరించిన సంఘటనపై హాస్పిటల్ యజమాని ఎం.డి షబనా బేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ హాస్పిటల్ లో ప్రాథమిక చికిత్స కోసం వచ్చిన గుడ్ల నర్వ గ్రామానికి చెందిన ఎట్టె శివకృష్ణ అని వ్యక్తి తమ హాస్పిటల్ లో కేవలం పరీక్షలు చేయించుకొని ప్రాథమిక చికిత్స పేరుతో మందులు వాడాడని, అప్పటికే అతని వ్యాధి ముదరగా అతనిని మెరుగైన చికిత్స కోసం మహబూబ్నగర్ లోని ఓ ప్రముఖ వైద్యునికి రిఫర్ చేశామని అతను అక్కడ కూడా అన్ని విధాల పరీక్షలు, చికిత్సలు పొంది కోలుకున్నాడని, తిరిగి నెల తర్వాత తమ హాస్పిటల్లో చికిత్స పొందినందుకు తనకు ఆరోగ్యం విషమించిందని అసత్య ప్రచారం చేస్తూ ఇటీవల తమకు గిట్టని కొందరి ప్రోత్సాహంతో తమపై లేనిపోని ఆరోపణలు చేస్తూ తనకు న్యాయం జరగాలని , తమ హాస్పిటల్ మూసివేయాలని, జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేస్తూ కలెక్టరేట్ వద్ద కొందరు బీఎస్పీ పార్టీ కార్యకర్తలను వెంట పెట్టుకొని ధర్నాలు చేయడం,అడిగినంత డబ్బు ఇస్తే తమ ఆందోళన విరమించుకుంటామని లేని పక్షంలో తమ ఆందోళన ఉధృత చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని ఈ విషయమై సదరు వ్యక్తుల నుంచి తమకు ప్రాణహాని ఉన్నందున ముందు జాగ్రత్తగా అన్ని ఆధారాలతో, పెద్ద ఆసుపత్రిలో చికిత్స పొందిన నివేదికలతో సహ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా తమ హాస్పిటల్ కేవలం ప్రాథమిక చికిత్సలకు మాత్రమే పరిమితమైందని ఇట్టి హాస్పిటల్ ను రిజిస్టర్డ్ డాక్టర్ సుధాకర్ గారు ఎంబిబిఎస్ అనే వైద్యుడు అద్దె ప్రాతిపదికన నడుపుకుంటూ ఉన్నాడు తప్ప హాస్పిటల్ వ్యవహారంలో తమ ప్రమేయం గాని తన భర్త ప్రమేయం కానీ ఏమాత్రం లేదని తన భర్త సదరు హాస్పిటల్ లో డాక్టర్కు అసిస్టెంట్ గా మాత్రమే పనిచేస్తున్నాడు తప్ప ఆస్పత్రికి అతనికి ఎలాంటి సంబంధం లేదని, ఇప్పటికే చాలామంది తమ ఆసుపత్రి పై ఫిర్యాదులు చేస్తూ తమ పట్ల బెదిరింపులకు పాల్పడుతూ వేలకొద్దీ రూపాయలు వసూలు చేశారని, ఓ ప్రముఖ పత్రికలో స్థానికంగా పనిచేసే విలేఖరి గత 12 ఏళ్లుగా తమను తీవ్రంగా బెదిరిస్తూ తమ వద్ద25 లక్షల పైగా అక్రమంగా వసూలు చేశాడని, తిరిగి ఇటీవల ఐదు లక్షలు ఇవ్వాలని లేనిచో తమ ఆసుపత్రిని మూయించి వేస్తానని బెదిరించాడనీ ,ఈ విషయమై అతనిపై పోలీసులకు అన్ని ఆధారాలు వీడియో క్లిప్పింగులు, సెల్ రికార్డు క్లిప్పింగులతో సహా పోలీసులకు సమర్పించామని, కానీ ఇప్పటికీ అతనిపై ఎలాంటి చర్య తీసుకోవడం లేదని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆ కుటుంబానికి చెందిన అన్నదమ్ములు తనపై కక్ష సాధింపుతో ఇలాంటి అక్రమ వసూలు బెదిరింపులకు ఉసిగొలుపుతున్నారని, ఈ విషయమై తాను ఇచ్చిన ఫిర్యాదు పట్ల సమగ్ర విచారణ జరిపి అక్రమ వసూళ్లు బెదిరింపులకు పాల్పడిన సదరు వ్యక్తులపై చట్టపరంగా చర్య తీసుకొని తమకు న్యాయచేకూర్చాలని ఫిర్యాదు దారు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# దొడగుంటపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్: మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో కుప్పిరెడ్డి చంద్రారెడ్డి స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు 7000 ఎంట్రీ ఫీజు చెల్లించి డ్రాలో పాల్గొనాలని వారు తెలిపారు. ఏప్రిల్ 2న డ్రాలు తీసి మూడు నుంచి టోర్నమెంట్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు ఏప్రిల్ 2 లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మొదటి బహుమతి 1,10,000 ద్వితీయ బహుమతి 70000 మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 5000 బెస్ట్ బ్యాట్స్మెన్ 2000 బెస్ట్ బౌలర్ 2000 బెస్ట్ కీపర్ 1000 బెస్ట్ క్యాచ్ 500 నగదు ఇవ్వనున్నారు. ప్రతి మ్యాచ్ కు 15 ఓవర్లు ఉంటాయని సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్ కు 16 ఓవర్లు నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంటులో పాల్గొనే క్రీడాకారులు తమ క్రీడా సామగ్రిని వెంట తెచ్చుకోవాలని అంపైర్లదే తుది నిర్ణయం ఉంటుందని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం






**- నిత్య అన్నదానం కొరకై రూ. 25116/- సహాయ అర్థం**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మార్చి 20: శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో 1974 - 76 పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆనాటి పూర్వ విద్యార్థులు అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసించారు. ఓ1974 - 76 పదవ తరగతి అనంతరం ఇంటర్ పూర్వ విద్యార్థులంతా కలిసి ఉమామహేశ్వర దేవస్థానం లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు. తమ చిన్న నాటి మిత్రుడు ఆలయ కమిటీ చైర్మన్ గా చేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి, తోటి మిత్రులు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించన తధానంతరం తమ వంతు సహాయంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి 25116/-రూపాయలవిరాళంగ ఉమామహేశ్వర



దేవస్థాన కమిటీ చైర్మన్ కందురి సుధాకర్ కు అందజేశారులిఈ కార్యక్రమంలో ఆల కమిటీ ఈవో శ్రీనివాసరావు, పాలకమండలి అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకున్న డాక్టర్ ఆదిత్య రెడ్డి



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: రంగారెడ్డి జిల్లా కొత్తూరు సమీపంలో ఉన్న జహంగీర్ పీర్ దర్గాను బుధవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి తనయుడు ఏఐపిసి కోఆర్డినేటర్ వనపర్తి యువనేత డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి దర్శించుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి డోకా లేకుండా సజావుగా సాగడంతో పాటు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరై మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# మండలం రైకోడ్ గ్రామం కర్చల్



ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా రిపోర్టర్ మధుకర్ రెడ్డి : శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ దేవాలయం కర్చల్ గ్రామం లో కర్చల్ గౌడ సంఘం గ్రామస్తులు ఇతర గ్రామాల భక్తుల సహాయ సహకారంతో పునారిమించడం జరిగింది ఇట్టి దేవాలయం నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనందుకు ప్రతి ఒకరికి హృదయ పూర్వక ధన్యవాదలు మరియు అమ్మవారి విగ్రహ, శిఖర,ధ్వజా ప్రతిష్ట కార్యక్రమం 25/03/2024 నుండి 27/03/2024 వరకు పెట్టడం జరిగింది కావున ఇట్టి కార్యక్రమం లో ప్రతి ఒకరు పాల్గొనాలని విజయవంతం చెసి అమ్మవారి దీవెనలు ఆశీర్వాదలు అందుకోగలరిని మనవి

## ఆపదలో చేయూతనిచ్చిన మున్నూరు కాపు సంఘం నాయకులు

**ఆపదలో ఉన్న మున్నూరు కాపు సంఘం సభ్యురాలికి ఆర్థిక చేయూతను అందించిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు నరసింహ, వంశీకృష్ణ ,తోట విట్టల్ ,తిప్పరి రాజబాబు**



నేటి ఫోకస్ న్యూస్ ,నాచారం: నాచారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తమ సంఘం సభ్యురాలు దోర్నాల లీలావతి అల్లుడికి బ్రెయిన్ స్ట్రోక్ రావడం వలన నిమ్స్ హాస్పటల్ అడ్మిట్ కావడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు నరసింహ, వంశీకృష్ణ, తోట విట్టల్, తిప్పరి రాజబాబు వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ధన్ జువెల్లరీ షాప్‌ని ప్రారంభించిన గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి




నేటి ఫోకస్ న్యూస్, నాచారం: నాచారం పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న దన్ జువెల్లరీ షాపుని జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్ మరియు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాలా దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలతో పాటు మెరుగైన సేవలు అందించాలని దినదినం షాపు అభివృద్ధి చెందాలని అలాగే షాపు యాజమాన్యానికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో షాపు యజమాన్యం బహులాలు మరియు నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, దాసరి కర్ణ, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న యం. యల్.ఏ









మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 20 : మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు గౌ,, శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పర్యాటనలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామం నందు గల శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని. అనంతరం వెంకటాద్రి పాలెం గ్రామంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి లో ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు



ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి: తెలంగాణ మాజీ మంత్రి వర్యులు. బిజెపి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటెల రాజేందర్ 60వ పుట్టిన రోజు వేడుకలను ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు జగదీష్ బాబు లు మాట్లాడుతూ... వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్ గిరి గడ్డపై బీజేపీ జెండా ఎగడం ఖాయమని అన్నారు. ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసిన అనంతరం, అన్నదాన కార్యక్రమని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యమూర్తి, జిల్లా మరియు డివిజన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్, మహిళ మోర్చ అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి సాయి, బీజేవైఎం అధ్యక్షుడు కార్తిక్, యశ్వంత్, సాయి లోహిత్, చారీ, అనిల్, సురేష్, దీపక్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ కూలర్‌ను ప్రారంభించిన బండి



బాలానగర్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పులి శ్రీకాంత్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, సంయుక్తంగా ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాకపోకలు సాగించే బాటసారులకు వేసవిని దృష్టిలో ఉంచుకుని చల్లని స్వచ్ఛమైన తాగునీటి అభినందణీయమని ప్రశంసిం చారు. పులి శ్రీకాంత్ గౌడ్, పులి శివ కుమార్ గౌడ్‌లను అభినందిస్తు వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చ డానికి చల్లని నీరు అందించడానికి వాటర్ కూలర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఇలాంటి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఒక మంచి అభిప్రాయం ప్రజలకు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరం గం, పుష్పారెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, శేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.